

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్ల పంపిణీ

2 లో

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 06, మార్చి, 2026 పేజీలు: 04

# అక్రమంగా ఇసుకను తరలిస్తే ఉక్కు పాదం మోపుతాం

**-వీపనగండ్ల మండలం తూముకుంట వాగులో 9 ట్రాక్టర్లు సీజ్.**

**-జిల్లాలో మూడు రోజుల్లో 30 ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు.**

**-జిల్లా ఎస్పీ సునీతారెడ్డి.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: వనపర్తి జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి హెచ్చరించారు. గురువారం వీపనగండ్ల మండలం తూముకుంట వాగులో అక్రమంగా తరలిస్తున్న 9 ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఆమె తెలిపారు. జిల్లాలో గత మూడు రోజులుగా అనుమతులు లేని 30 ట్రాక్టర్ల పై కేసులు నమోదు చేశామని చెప్పారు. ప్రకృతి సంపదలను అక్రమంగా దోచుకోవడం వల్ల పర్యావరణ సమతుల్యతకు తీవ్ర భంగం కలుగుతుందని భవిష్యత్తు తరాలకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుందని అన్నారు.



2 లో



# చీకటి ఒప్పందాల నాయకులను సస్పెండ్ చేయాలి

- మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి కారణమయ్యారు
- కాకిరాల, కిశోర్ రెడ్డి ల తీరుపై డాక్టర్ సోమేశ్వరరావు ధ్వజం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 5

2 లో

# చోరీ కేసు చేదించిన పోలీసులు..



2 లో

ఆరుగురు నిందితులు అరెస్టు..

ఆరు లక్షలు నగదు, కారు, 6 సెల్ ఫోన్లు, ఐరన్ రాడ్డు, స్క్రూ డ్రైవర్ స్వాధీనం

# చీకటి ఒప్పందాల నాయకులను సస్పెండ్ చేయాలి

**- మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి కారణమయ్యారు**

**- కాకిరాల, కిశోర్ రెడ్డి ల తీరుపై డాక్టర్ సోమేశ్వరరావు ధ్వజం**

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 5



కాంగ్రెస్ లో కొనసాగుతున్నట్లు నటిస్తూ బీఆర్ఎస్ పార్టీతో చీకటి స్నేహం చేస్తున్న నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలోని డాక్టర్ సోమేశ్వరరావు నివాసంలో గురువారం కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు వారి ఓటమికి గల కారణాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా డాక్టర్ సోమేశ్వర రావు మాట్లాడుతూ..... తొర్రూరు మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో నిలిచి శక్తి వంచన లేకుండా పోరాడామని, ఇరువురు పార్టీ ద్రోహులు బీ ఆర్ ఎస్ తో కుమ్మక్కై పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారన్నారు.

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీ పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు దృష్టి సారించడంతో నియోజకవర్గంలో ఎలాంటి భూ, ఇసుక, పోలీస్ సెటిల్మెంట్లు, ఇతర దందాలు జరగడంలేదన్నారు. దందాలకు, అక్రమ వసూళ్లకు, సెటిల్మెంట్లకు కేరాఫ్ గా నిలిచే ఇరువురు నాయకులకు అది మింగుడు పడలేదన్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని బలహీనపరిస్తేనే తమకు అడ్డు ఉండదని భావించి ప్రతిపక్షంతో చేతులు కలిపి ఎన్నికల్లో అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని స్పష్టం చేశారు.

ముమ్మాటికీ కాకిరాల హరిప్రసాద్, రామ సహాయం కిషోర్ రెడ్డిలది ద్రోహ చరిత్ర అని, అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. వారి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట అని దుయ్యబట్టారు. ద్రోహ బుద్ధి అనేది వారి డీఎన్ఏలోనే ఉందన్నారు. బీ ఆర్ ఎస్ కు కొమ్ముకాస్తూ, కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కుట్రలు చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు.

తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో, పంచాయతీ ఎన్నికల్లో 7 స్థానాల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కాకిరాల, కిషోర్ రెడ్డి లే కారణమన్నారు.

వారికి బాధ్యత అప్పగించిన వార్డుల్లో, ఇతర వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించారన్నారు.

వారి తీరు వల్ల పార్టీకి జరుగుతున్న నష్టం పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలకు వివరించామన్నారు.

పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను సర్పంచులుగా నిలిపి గెలిపించారని, వారిని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా చూపించే ప్రయత్నం చేశారన్నారు. మున్సిపల్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమైన రామ సహాయం కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్ లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు.

దీనిపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.

వారు పార్టీలో ఉండటం వల్ల పార్టీకి లాభం జరగకపోగా నష్టం ఎక్కువగా జరుగుతోందని,

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో హరి ప్రసాద్, కిషోర్ రెడ్డిలకు సంబంధాలు ఉన్నాయన్నారు.

వీరు పెట్టిన అభ్యర్థులకు దయాకర్ రావు మద్దతు పలికాడని, దానికి సంబంధించిన వీడియో ఆధారాలు మా దగ్గర ఉన్నాయన్నారు. కాంగ్రెస్ మహిళ నాయకురాలు పంజా కల్పన మాట్లాడుతూ కాకిరాల,కిషోర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని, అలాంటి నమ్మకద్రోహులను పార్టీ నుండి తరిమి కాంగ్రెస్ ను కాపాడుకోవాలన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు నిలబెట్టిన అభ్యర్థులను ఓడిస్తామని తమతో పలుసార్లు చెప్పారని, వారు ఈనాడు పార్టీ కోసం పనిచేయలేదని, ఇలాంటి చీడపురుగులను పార్టీ నుండి తరిమివేయాలని అధిష్టానాన్ని కోరారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జలగం శ్రీనివాస్, చెవిటి సధాకర్, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సురేందర్ రాజు, జాటోత్ రవి నాయక్, వెంకన్న యాదవ్, వెన్నెం సోమిరెడ్డి, గూడెల్లి రామచంద్రయ్య, మోకాటి వెంకన్న, ధర్మారపు కిరణ్, వెంకట్ రెడ్డి, జిలుకర సురేందర్, తూర్పాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# నంది హిల్స్ డెవలప్ మెంట్ కమిటీ అధ్యక్షులుగా ఉంద్యాల సుధాకర్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



వనపర్తి జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ కాలనీ డెవలప్ మెంట్ నూతన అధ్యక్షులుగా విశ్రాంత ఉపాధ్యాయులు ఉంద్యాల సుధాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రాత్రి కమిటీ హాల్ ప్రాంగణంలో కాలనీవాసులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవాధ్యక్షులు నరసింహ తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఆస్కని చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా నాగేశ్వరరెడ్డి, ఏడు దొడ్ల తిరుపతిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా ప్రతాప్ రెడ్డి, జ్యోతి, రంగారెడ్డి, కోశాధికారిగా గోకం నాగరాజు, సాంస్కృతిక కార్యదర్శిగా ఆకుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులుగా వీరయ్య, పొట్లపల్లి జగదీశ్వర్, శ్రీనివాసరెడ్డి లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి కాలనీవాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# తల్లిని గొడ్డలితో నరికిన కొడుకు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 5



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలో కన్న కొడుకు తల్లిని గొడ్డలితో నరికిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలకు వెళితే, చిట్టిమల్ల లచ్చుమ్మ (70) పెన్షన్ పై ఆధారపడి జీవనం సాగిస్తుంది. ఆమె కుమారుడు చిట్టి మల్ల యాకయ్య (అజీమ్) పని పాట లేకుండా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్య అతడిని వదిలేసి పుట్టింటికి వెళ్ళింది. మద్యం కోసం రోజు కన్నతల్లిని వేధిస్తున్నాడు. బుధవారం రాత్రి భోజనం చేసి లచ్చుమ్మ నిద్రలోకి జారుకుంది. ఆ సమయంలో తప్ప తాగి ఇంటికి వచ్చిన యాకయ్య నిద్రలో ఉన్న తల్లిని లేపి మద్యానికి డబ్బులు కావాలంటూ ఇబ్బంది పెట్టాడు. నా దగ్గర డబ్బులు లేవు నాయనా నన్ను వదిలేయరా అని బ్రతిమిలాడింది. నాకు డబ్బులు ఇవ్వవా అంటూ ఆగ్రహంతో ఊగిపోతూ ఇంట్లో ఉన్న గొడ్డలితో తల్లి మెడ కాలు చేతులపై నరికాడు.

తీవ్ర రక్తస్రావంతో తల్లి విలవిలలాడింది. స్థానికులు గమనించి యాకయ్యను దూరంగా పంపించారు. అప్పటికే అపస్మారక స్థితికి చేరిన వృద్ధురాలిని స్థానికులు 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. ఈ ఘటనపై స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్ల పంపిణీ



కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 05:

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా కడ్తాల్,ఆమనగల్,మాడ్గుల్,తలకొండపల్లి,కల్వకుర్తి, వెల్దండ మండలాల్లో దాదాపు 3,600 కు పైగా ముస్లిం మైనారిటీ కుటుంబాలకు ఖర్జూర పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలిగిస్తుందని అన్నారు,

ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు ఆత్మశుద్ధికి,ఆధ్యాత్మిక సాధనకు నిదర్శనమని తెలిపారు, ప్రతి రోజు ఉపవాసాలు ఆచరిస్తూ మనసును పవిత్రంగా ఉంచుకోవడం, ప్రేమ, కరుణ, దానం వంటి గొప్ప విలువలను ఆచరణలో పెట్టడం రంజాన్ మాసం గొప్పతనమని,ఈ పవిత్ర సమయంలో తనవంతు చిరు కానుకగా ముస్లిం మైనారిటీ సోదరులకు ఖర్జూర పండ్లను పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు,మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తనవంతు తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమాలలో స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులతో పాటు ఆయా మండలాల ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,రఘు,లింగం,గణేష్,యాదయ్య,విజయ్ ,శ్రీపతి,శేఖర్,నాగిళ్ళ శివ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే ఉక్కు పాదం మోపుతాం

**-వీపనగండ్ల మండలం తూముకుంట వాగులో 9 ట్రాక్టర్లు సీజ్.**

**-జిల్లాలో మూడు రోజుల్లో 30 ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు.**

**-జిల్లా ఎస్సీ సునీతారెడ్డి.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి హెచ్చరించారు. గురువారం వీపనగండ్ల మండలం తూముకుంట వాగులో అక్రమంగా తరలిస్తున్న 9 ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఆమె తెలిపారు. జిల్లాలో గత మూడు రోజులుగా అనుమతులు లేని 30 ట్రాక్టర్ల పై కేసులు నమోదు చేశామని చెప్పారు. ప్రకృతి సంపదలను అక్రమంగా దోచుకోవడం వల్ల పర్యావరణ సమతుల్యతకు తీవ్ర భంగం కలుగుతుందని భవిష్యత్తు తరాలకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడవద్దని సూచించారు. వీపనగండ్ల మండలంలో అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలపై వనపర్తి సీఐ రత్నం పర్యవేక్షణలో వీపనగండ్ల ఎస్సై రాణి పటిష్ట చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు.



# ఈనెల 7న ఉపన్యాస పోటీలు

తొర్రూరు నీటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 5

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్--2026 పేరిట ఈనెల 7న కళాశాలలో జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాములు తెలిపారు.గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ లూనావత్ వాల్యా నాయక్ తో కలిసి ప్రిన్సిపాల్, అధ్యాపకులు పోటీల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రాములు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ వాల్యా నాయక్ లు మాట్లాడుతూ 50 సంవత్సరాల కాలంలో అత్యవసర పరిస్థితి, భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు అనే అంశంపై 3 నిమిషాల ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 01-09-2025 నాటికి 18--25 సంవత్సరాల వయస్సు గల యువత పాల్గొనడానికి అర్హులని తెలిపారు.మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకుని, సూచించిన లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,
ఉపన్యాస పోటీల్లో ప్రతిభకనబరిచిన పది మందిని ఈనెల 17 నుంచి 20 వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని, అక్కడ ఎంపికైనవారు ఈనెల 28 నుంచి 30 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.ఇతర వివరాలకు 9618528643 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# వేం నరేందర్ రెడ్డికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక అభినందనలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రాజ్యసభ సభ్యుడిగా ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పేరును ఏఐసీసీ ఖరారు చేయడంతో ఎమ్మెల్యే మేగారెడ్డి ఆయనను కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గురువారం అసెంబ్లీలో వేం నరేందర్ రెడ్డి నామినేషన్ ప్రక్రియకు హాజరు కావడంతో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులతో కలిసి ఆయన శుభాభినందనలు తెలిపారు.

# ఘనంగా ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్ -- బుచ్చమ్మ 50వ వివాహ వార్షికోత్సవం

నాచారం, మార్చి5 (నేటి ఫోకస్ న్యూస్) :



ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్ -- బుచ్చమ్మ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై దంపతులను శుభాకాంక్షలతో సత్కరించారు. అర్ధశతాబ్ద కాలంగా పరస్పర గౌరవం, కుటుంబ విలువలతో ఆదర్శ దాంపత్య జీవితాన్ని కొనసాగిస్తున్న దంపతుల ప్రయాణాన్ని అతిథులు ప్రశంసించారు. వేడుకలు ఆనందోత్సాహాల నడుమ సాంప్రదాయబద్ధంగా సాగాయి.

# చోరీ కేసు చేదించిన పోలీసులు..


## ఆరుగురు నిందితులు అరెస్టు.. ఆరు లక్షలు నగదు, కారు, 6 సెల్ ఫోన్లు, ఐరన్ రాడ్డు, స్ర్కూడ్రైవర్ స్వాధీనం




కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 05:

కల్వకుర్తి డివిజన్ లోని వంగూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన దొంగతనం కేసును పోలీసులు ఎట్టకేలకు చేదించారు. కేసు వివరాలను గురువారం కల్వకుర్తి డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్పి సై రెడ్డి రెడ్డి వెంకట్ రెడ్డి వివరాలు వెల్లడించారు. దొంగతనం కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.
ఏ1. కోలుకులపల్లీ నాగేష్ , కొండారెడ్డి పల్లి గ్రామం, వంగూర్ మండలం, నాగర్ కర్నూల్ జిల్లా,
ఏ2. పుట్ట వెంకటయ్య కొండారెడ్డి పల్లి, వంగూర్ మండలం, నాగర్ కర్నూల్ జిల్లా,
ఏ3. ఎనుముల జంగయ్య గుండాల గ్రామం వెల్దండ మండలం, నాగర్ కర్నూల్ జిల్లా.
ఏ4. కుంచేపు సైదులు కొండారెడ్డి పల్లి, వంగూర్ మండలం, నాగర్ కర్నూల్ జిల్లా.
ఏ5. పెరుమాళ్ళ రామస్వామి గుండాల గ్రామం, వెల్దండ మండలం, నాగర్ కర్నూల్ జిల్లా.
ఏ6. దొడ్డి యాదయ్య
గుండాల గ్రామం, వెల్దండ మండలం, నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన నిందితులుగా గుర్తించినట్లు డిఎస్పి తెలిపారు. వారి నుండి
6 లక్షల నగదు, కారు,
6సెల్ ఫోన్లు, 1 ఐరన్ రాడ్డు, 1 స్ర్కూ డ్రైవర్ స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి చెప్పారు.
గత నెల ఫిబ్రవరి 26న వంగూరు మండలంలోని సర్వారెడ్డిపల్లి లో చిన్న పుల్లయ్య తన కూతురు డెలివరీ కి హైదరాబాద్ వెళ్ళాడు. తన తల్లి శాంతమ్మ ఇంటికి తాళం వేసి కూలి పనులకు వెళ్ళింది. ఆమె తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి బీరువా కూడా విరగొట్టి ఉన్నది. వెంటనే ఆమె తన కుమారుడు చిన్న పుల్లయ్య కు సమాచారం చేరవేసింది. అతడు వచ్చి ఇంటిని పరిశీలించగా అర్థ తులం బంగారం, నగదు రూ. 4.10 వేలు దొంగతనం జరిగిందని గుర్తించి 27న వంగూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు పై వంగూరు పోలీస్ స్టేషన్ లో దొంగతనం కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ కేసులో నేరస్తులు ఏ1, ఏ 6 లు కలసి దొంగతనము చేశారని చెప్పారు. గత నెల ఫిబ్రవరి 25న అచ్చంపేట మండలంలోని హాజీపూర్ గ్రామంలో రెడ్డెమోని సైదులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి అల్మార, లాకర్ తెరిచి రూ.5.80 వేలు నగదు, ఆరున్నర తులాల బంగారు ఆభరణాలు దొంగిలించారు. వాటి విలువ సుమారు రూ.7 లక్షలు ఉంటుందని చెప్పారు. దీనిపై అచ్చంపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ కేసులో నేరస్తులు ఏ1, ఏ5 లు కలసి దొంగతనం చేసినట్లు డీఎస్పీ చెప్పారు. గత సంవత్సరం డిసెంబర్ 16న సాయంత్రం నాగర్‌కర్నూల్ పట్టణం ఈశ్వర్ కాలనీ లో చంద్రకళ అనే మహిళ ఇంటికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న సుమారు 4 తులాల బంగారు మంగళసూత్రాన్ని లాక్కొని పరారయ్యాడు. బంగారం విలువ 80 వేలు ఉంటుందని చెప్పారు. ఈ ఘటనపై బాధితురాలి భర్త పెరుమాండ్ల సాయి ఈశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నేరస్తులు ఏ1, ఏ2 మరొక నేరస్తుడి తో కలసి దొంగతనము చేశారు. 26 అక్టోబర్ 2024 ఉదయం సుమారు 9:గంటల సమయంలో కల్వకుర్తి పట్టణంలోని ఫిర్యాదు దారు పినిమెరి తిరుపతమ్మ (65) వద్దకు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఎలక్ట్రిషియన్లు అని చెప్పి ఇంటి కరెంట్ చెక్ చేస్తామని చెప్పి లోపలికి ప్రవేశించారు. లోపలికి వెళ్లిన తర్వాత వారు ఆమెను పట్టుకుని నోటిలో చీర పెట్టి దాడి చేసి ముక్కు వద్ద గాయపరిచి, ఆమె మెడలో ఉన్న 3 తులాల బంగారు గొలుసు లాక్కొని అక్కడి నుండి పారిపోయారు. బంగారం విలువ రూ. 60 వేలు ఉంటుందని డిఎస్పి వెల్లడించారు. ఈ కేసులో నేరస్తులు ఏ1 మరొక నేరస్తుడితో కలసి దొంగతనం చేశారు. కాగా ఈ రోజు ఉదయం 10 గంటల సమయములో వెల్దండ సిఐ, వంగూరు ఎస్సై లు తమ సిబ్బంది తో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు శ్రీశైలం ఎక్స్ రోడ్డు దగ్గర గల ధాబా వద్ద నేరస్థులు ఆరుగురు కారు తో పట్టు బడినట్లు డిఎస్పి తెలిపారు. వారిని పట్టుకుని విచారించగా నేరాలు ఒప్పుకున్నారు. కాగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో నేరస్తులు మద్యానికి అలవాటు పడి సరైన ఉపాధి లేకపోవడం వలన ఒకరికొకరు పరిచయం ఏర్పరచుకొని ముఠాగా ఏర్పడి తాళాలు వేసిన ఇండ్లతో పాటు మధ్యాహ్నం వేల ఎవరూ లేని సమయంలో ఇళ్లను గుర్తించి తాళాలు విరగగొట్టి నగదు, బంగారం దొంగిలించేవారనిడీఎస్పీ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.
ఏ1 నిందితుడు గతంలో ఎల్బి నగర్ పోలీస్ స్టేషన్ , చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఏరియాలలో దొంగతనము కేసులలో జైలు కు వెళ్లడం జరిగిందని డిఎస్పి తెలిపారు. సమావేశంలో వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి, వంగూరు ఎస్సై మహేష్. సిబ్బంది ఉన్నారు.

# ఉప్పరగూడెం లో ఘనంగా వివాహ వేడుక



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి దయాకర్ రావు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 05

మండల పరిధిలోని ఉప్పరగూడెం గ్రామంలో నిర్వహించిన వివాహ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ నివాసి బైన బిక్షపతి కుమార్తె వివాహానికి విచ్చేసిన ఆయన, నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన దంపతుల దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆనందంతో నిండాలని ఆకాంక్షించారు. కుటుంబంలో జరిగే వివాహాలు బంధాలను మరింత బలపరుస్తాయని, కొత్తగా జీవితం ప్రారంభిస్తున్న వధూవరులు పరస్పర అవగాహనతో ముందుకు సాగాలన్నారు. వధూవరులకు ప్రత్యేకంగా ఆశీస్సులు అందించి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు శ్రీరాం సంజయ్, శ్రీరాం సుధీర్, దుంపల సమ్మయ్య, సల్దండి సుధాకర్, దుంపల వేణు పాల్గొన్నారు. అలాగే యువ నాయకులు పాశం సాయిరాం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు అన్యాయం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం : కొరపాక అంజి మాదిగ

నాచారం,మార్చి 5(నేటి ఫోకస్ న్యూస్)



లోక్‌సభ, రాజ్యసభ, శాసనమండలిలో మాదిగలకు సరైన ప్రాతినిధ్యం కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ విమర్శించారు. తాజాగా ఖాళీ అయిన తెలంగాణ రాజ్యసభ సీటును మాదిగలకు ఇవ్వకుండా రెడ్డి వర్గానికి కేటాయించడం వల్ల మాదిగలకు మరోసారి అన్యాయం జరిగిందన్నారు. లోక్‌సభలో మాదిగలకు స్థానం లేకపోవడం, రాజ్యసభలు మరియు శాసనమండలిలోనూ మాదిగలను పక్కన పెట్టడం బాధాకరమని పేర్కొన్నారు. మాదిగల హక్కుల సాధన కోసం మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాట కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.